# నోట్లకట్టలను స్టేపుల్‌తో బిగించడం - తొలగించడం

**భారతీయ రిజర్వు బ్యాంకు**

**కేంద్రకార్యాలయం**

**బ్యాంకింగ్ కార్యకలాపాలు మరియు అభివృద్ధి విభాగం**

**సెంటర్-1, వరల్డ్ ట్రేడ్ సెంటర్**

**కఫె పరెడ్, కొలాబ, ముంబాయి-400 005**

నవంబర్ 7, 2001

కార్తీకం 16, 1923(శ)

డిబిఒడి నం. డిఐఆర్. బిసి. 42/13.03.00/2001-02

బ్యాంకింగు రెగ్యులేషన్స్ చట్టం, 1949, సెక్షన్ 35ఎ ప్రకారం సంక్రమించిన అధికారాలను పురస్కరించుకొని, భారతీయ రిజర్వు బ్యాంకు, ప్రజా ప్రయోజనం దృష్ట్యా అవసరమూ ఉపయోగమూ అని సంతృప్తి చెందిన మీదట, ఇక మీదట, తక్షణమే కింది విధంగా చేయాలని అదేశించింది.

1. తాజా/ తిరిగి జారీ చేయదగిన/జారీచేయలేని నోట్ల కట్టలకు బ్యాంకులు స్టేపుల్ చేయరాదు. అందుకు బదులుగా నోట్లకట్టలను కాగితం బాండ్లతో భద్రంచేయాలి.
2. బ్యాంకులు నోట్లను జారీ చేయదగిన, జారీచేయలేని నోట్లుగా విడగొట్టి, క్లీన్ నోట్లను మాత్రమే ప్రజలకు జారీ చేయాలి. కరెన్సీ చెస్ట్‌లద్వారా ఇన్వార్డ్ రెమిటెన్స్‌లలో బ్యాంకులు, పాడయిన నోట్లను స్టేపుల్‌తో బిగించని స్థితిలో భారతీయ రిజర్వు బ్యాంకుకు పంపాలి.
3. బ్యాంకు నోట్ల వాటర్‌మార్క్ విండో మీద ఏ రకమైన రాతనయినా బ్యాంకులు వెంటనే నిలిపి వేయాలి.

(కె.ఎల్. క్షేత్రపాల్)

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్